మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కోయిల్‌సాగర్‌లో చేపల పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, నవంబర్ 11 : మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు, దేవరకద్ర పెద్దచెరువులో సహకార సంఘం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో 3.88లక్షల, దేవరకద్ర పెద్ద చెరువులో 60వేల చేప పిల్లలను వదిలారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులు జీవనోపాధి పొందేందుకు ప్రభుత్వం 100 శాతం సబ్సిడీ ద్వారా చేపపిల్లలను ఉచితంగా అందిస్తుందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మత్స్యకారులను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని దేవరకద్ర మత్స్యకారులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. తల్లిదండ్రులు ఆడబిడ్డలను భారంగా భావించవద్దని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గంలోని దామరగిద్ద, నారాయణపేట మండలం, పట్టణానికి చెందిన మొత్తం 366 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి రాధిక రోహిణి, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంతిరెడ్డి, నాయకులు అంజిల్‌రెడ్డి, ఆదిహన్మంతురెడ్డి, ఫారుఖ్, వర్మ, శ్రీను, వెంకట్రాములు, ఆర్డీవో రాంచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ హన్మంతు, మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, కౌన్సిలర్లు సలీం, రాజేశ్వరీ, మార్కెట్ డైరెక్టర్ శరణప్ప, వెంకట్రాములు, తాసీల్దార్లు పాల్గొన్నారు.

ఆడబిడ్డల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

మరికల్, నవంబర్ 11 : తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల అభివృద్ధికి కృషి చేస్తుందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సూర్య చంద్ర ఫంక్షన్ హాల్‌లో ధన్వాడ, మరికల్ మండలాలకు చెందిన 85మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి కోరారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను ఎమ్మెల్యే పరిశీలించారు. కులగణన సర్వేకు వచ్చే ఎన్యుమినేటర్లకు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ధన్వాడ తాసీల్దార్ సింధుజా, మరికల్ ఆర్ఐ సుధాకార్‌రెడ్డి, సిబ్బంది గోపాల్‌రావు, మల్లేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదశివారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటాంరెడ్డి, నాయకులు నరహరి, వీరన్న, కృష్ణయ్య, నిరంజన్‌రెడ్డి, రాజు, సూర్య మోహన్, హరీశ్, సూర్య మోహన్, కృష్ణయ్య, రామకృష్ణరెడ్డి, గోవర్ధన్, రాములు, రఘు పాల్గొన్నారు.

నిందితుడికి 21 ఏండ్ల కఠిన కారాగార శిక్ష

మక్తల్, నవంబర్ 11 : పోక్సో కేసులో నిందితుడికి 21 ఏండ్ల కఠిన కారాగార జైలుశిక్షతోపాటు రూ.21వేలు జరిమానా విధిస్తూ నారాయణపేట జిల్లా గౌరవ ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు ఇన్‌చార్జి న్యాయ మూర్తి అబ్దుల్ రఫీ తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. మక్తల్ మండలంలోని చిన్న గోప్లాపూర్ గ్రామానికి చెందిన 34 ఏండ్ల గుండ్ల అనిల్.. ఇంటర్ విద్యార్థిని పొలం వద్దకు వెళ్లగా పెండ్లి చేసుకుంటానంటూ మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానంటూ బెదిరించి పలుమార్లు అఘాయిత్యానికి ఒడిగట్టాడు. కాగా, సదరు విద్యార్థిని కడుపునొప్పి వస్తుందని తల్లిదండ్రులకు చెప్పగా.. హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేసి ఏడు నెలల గర్భవతి అని తేల్చారు. దీంతో కూతురుపై బలవంతంగా అఘాయిత్యానికి పాల్పడిన గుండ్ల అశోక్‌పై చర్యలు తీసుకోవాలని నవంబర్ 30, 2020న మక్తల్ పోలీస్‌స్టేషన్లో తండ్రి ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై రాములు కేసు నమోదు చేయగా.. సీఐ శంకర్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ క్రమంలో ప్రస్తుత సీఐ చంద్రశేఖర్, ఎస్సై భాగ్యల క్షితిరెడ్డి ఆధ్వర్యంలో సాక్షులను లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐబీ కృష్ణయ్యగౌడ్, సీడీవోలు, ఎండీ కబీర్, భీమ్‌రాజ్ కోర్టులో ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీవిజయశ్రీధర్, ఆకుల బాలప్ప వాదనలు వినిపించగా.. నిందితుడిపై నేరం రుజువు అయినందున 21 ఏండ్ల జైలు శిక్ష, రూ.21 వేల జరిమానాతోపాటు బాధితురాలికి రూ.5లక్షలు పరిహారం ఇవ్వాలని జిల్లా గౌరవ ప్రధాన న్యాయ మూర్తి అబ్దుల్ రఫీ తీర్పు నిచ్చినట్లు డీఎస్పీ లింగయ్య తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించి.. రివార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన
తేది:11-11-2024
ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ అయిన SBI SME బ్రాంచ్ 3484, మహబూబ్ నగర్ తరపున చేయు ప్రకటన ఏమనగా, కె.నర్సిములు తండ్రి కె. భగవంతు, వయస్సు 49 సం॥రాలు, వృత్తి వ్యాపారం, నివాసము మహబూబ్‌నగర్ గారు క్రింద కనబరచిన షెడ్యూలు ధాబాల గల ప్లాట్ నందు నిర్మాణము నిమిత్తము పై బ్యాంక్ ద్వారా లోను తీసుకొనుటకు నిర్ణయించుకొని క్రింది షెడ్యులు ధాబాల గల ఆస్థికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెం. 3735/1994 కలదు. కాని తేది:04-10-2023 నాడు కల్వకుర్తి బస్ స్టాండ్‌లో ఒరిజనల్ డాక్యుమెంట్స్ పోయినవి అని సదరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాడు. కాని సదరు పోలీస్ స్టేషన్ వారు దొరకలేదు అని సర్టిఫికెట్ ఇచ్చినారు. పై తెలుపబడిన బ్యాంక్ వారు కె.నర్సిములు గారి నిర్మాణముకు ఋణము ఇచ్చుటకు ప్రాసెసింగ్‌లో ఉన్నారు. కావున పైన తెలిపిన లింకు డాక్యుమెంట్స్ ఎవరికైన దొరికిన క్రింద తెలుపబడిన అడ్వకేట్‌కు తెలపగలరు అని మరియు ఎవరికైన అభ్యంతరములు ఉన్నయెడల క్రింది తెలిపిన చిరునామారుకు ఈ ప్రకటన తెలుపడిని 7 రోజులలో సంబంధిత డస్పావేజుల ద్వారా సంప్రదించగలరు. లేని యెడల ఏలాంటి అభ్యంతరములు లేవు అని బ్యాంకు వారు ఋణము మంజూరు చేయగలరు.
షెడ్యూలు:- ప్లాట్ నెం.6, సర్వే నెం.2, 315.00 వైశాల్యాము సర్వే యార్డ్ : ఎనుగొండ గ్రామము, మహబూబ్ నగర్.
హద్దులు:- **East:** 15 Feet Road, **West:** Other open Plot, **North:** Plot No.2, **South:** Plot No. 4 & 5.
డి.సుదర్శన్ గౌడ్ B.Sc., L.L.B., అడ్వకేట్, ఇం.నెం. 4-11-34/1, రాంనగర్, మహబూబ్‌నగర్, సెల్ నెం. 9849105079

SHRIRAM Finance — వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS06UA-4549	TATA LPO 1512 CUMMINS FBV-P	2015
2.	AP09CS3033	DUSTER 110PS RXZ DIESEL 5 SEATER	2013

పై వాహనాలు తేది : 12-11-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, న్యూటౌన్, మహబూబ్‌నగర్.
V. Krishna Goud 9666685933 | Ziauddin Mohd 9949237303

బారులుదీరి.. సమస్యలు విన్నవించి..

- ప్రజావాణికి పోటెత్తిన అర్జీదారులు

కలెక్టర్‌కు సమస్యలు నివేదిస్తున్న ప్రజలు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 11 : ప్రజా ఫిర్యాదుల స్వీకరణ పరిష్కార దినం సందర్భంగా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి విభాగం ఎదుట అర్జీదారులు బారులు తీరారు. కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అర్జీలను స్వీకరించారు. కాస్తులో తామంటే పట్టా వేరొకరికి అయిందని, దివ్యాంగురాలైన వృద్ధురాలిని ఆదుకోవాలని.. నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణలో విధులు నిర్వర్తిస్తున్న ఆంధ్ర ఉద్యోగులను వెంటనే రిలీవ్ చేయాలంటూ.. ఇలా అనేక రకాలైన సమస్యలకు సంబంధించి మొత్తం 65 అర్జీలు రాగా పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణిలో 35అర్జీలు అందాయి. ఆయా సమస్యలతో కలెక్టరేట్‌కు వచ్చిన వారు తమ గోడును 'నమస్తే తెలంగాణ' ముందు ఏకరువు పెట్టుకున్నారు.

పండుటాకు గోడు పట్టించుకోరూ..

కాలు విరిగి నడవలేనిదుస్థితిలో ఉన్నా.. ఉమ్మడి కుటుంబమంతా ఒకే ఇంట్లో కలిసి ఉంటున్నాం. ఇరుకైన ఇంట్లో కష్టాలు కన్నీళ్లతో నిత్యం జీవితం నరకప్రాయంగా మారింది.. నాకు ప్రమాదం జరిగి నడుము, పక్కటెముకలు విరగడంతో.. కేటాయించిన సదరం ధ్రువీకరణ పత్రం గడువు ఈ ఏడాది మే 10 వరకు ఉండగా.. రెన్యూవల్ కోసం వెళ్తే అధికారులు 40శాతం కంటే తక్కువగా ఉందని తిరస్కరించారు. మరోసారి నిక్కచ్చిగా నిర్ధారణ చేసి నాకు న్యాయం చేయాలి.
- చిన్నమ్మ, రాంపూర్, కోయిలకొండ మండలం

పింఛన్ ఇప్పించండి బాంఛన్

అమ్మానాన్న ఇద్దరు చనిపోయారు.. అనాథను.. అంగవైకల్యం ఉంది.. అందుకు సంబంధించిన సదరం ధృవీకరణ పత్రం ఉంది.. అందులో 53శాతం దివ్యాంగురాలని ఉన్నా.. పింఛన్ మంజూరు చేయడం లేదు.. అనేక పర్యాయాలు కలెక్టర్ కార్యాలయంలో వినతులు, అర్జీలు అందించినా ఫలితం ఉండటం లేదు. అమ్మా.. మీరైనా న్యాయం చేయండి.
- రేష్మాబేగం, వీరన్నపేట, మహబూబ్‌నగర్ అర్బన్ మండలం

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదు

ఫిర్యాదుదారుడితో సమస్య తెలుసుకుంటున్న కలెక్టర్

నారాయణపేట టౌన్, నవంబర్ 11 : ప్రజావాణిలో ప్రజలు అందించే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచరాదని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 10 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో నేరుగా అర్జీలను స్వీకరించిన కలెక్టర్ వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజావాణి ఫిర్యాదులను ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే వాటిని పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలం, ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ, అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడాకారులకు సత్కారం

మక్తల్, నవంబర్ 11 : జాతీయ స్థాయి ఖోఖో, కరాటేలో రాణించిన కర్ని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులను సోమవారం కలెక్టర్ సిక్తాపట్నాయక్ అభినందించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో విద్యార్థులను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేసినట్లు హెచ్ఎం వెంకటయ్యగౌడ్ తెలిపారు. పాఠశాలలో చదువుతున్న శశిరేఖ ఖోఖోలో, కరాటేలో రుక్సానా ప్రతిభచాటారన్నారు. నిరంతరం విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న పీడీ రూపసు సైతం అభినందించారన్నారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, ఏఎంవో విద్యాసాగర్, ఎస్‌వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి

విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 11: చదువుతోపాటు నైపుణ్యం కలిగి ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత తొలి విద్యామంత్రి, భారత రత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినులకు వంద డబుల్ డెస్క్ బెంచీలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమాల్లో ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారిణి కౌసర్‌జహాన్, డీఐఈవో కార్యాలయ అధికారులు, సిబ్బంది సమద్, అలీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భూ సేకరణ స్పెషల్ కలెక్టర్‌గా
మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 11: భూ సేకరణ స్పెషల్ కలెక్టర్‌గా డి.మధుసూదన్ నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో జిల్లాలో పనిచేసిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ముకుందారెడ్డి హైదరాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా అక్టోబర్ 28న బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం అదనపు కలెక్టర్‌గా పని చేస్తున్న మధుసూదన్ నాయక్‌ను జిల్లాకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను కలెక్టరేట్, భూసేకరణ కార్యాలయ సిబ్బంది పూలబొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించి అభినందించారు.

కన్మనూర్ పంచాయతీ కార్యదర్శిపై
ట్రైనీ కలెక్టర్‌కు ఫిర్యాదు

మరికల్, నవంబర్ 11 : మరికల్ మండలంలోని కన్మనూర్ గ్రామ పంచాయతీ ఓటరు జాబితలో అవకతవకలకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కన్మనూర్ గ్రామస్తులు సోమవారం ట్రైనీ కలెక్టర్ గరిమనరులకు ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఓటరు వార్డుల జాబితలో ఇష్టానుసరంగా మార్చారని తెలిపారు. ఆ వార్డులో ఇల్లు లేకున్న ఉద్దేశం పూర్వకంగా ఓటరు జాబితలో మార్పులు చేశారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఇల్లు ఒక చోట, ఓటు మరో చోట ఉంటే ఎలాగాని వారు ప్రశ్నించారు. ట్రైనీ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో గ్రామస్తులు నవీన్‌గౌడ్, హరికాంత్‌రెడ్డి, మణికంఠగౌడ్, రవికుమార్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 11 : అడ్డాకుల మండలంలోని కందూరు అనుబంధ గ్రామంలో గౌరి డేవునిపల్లి వద్ద ఉన్న చెక్ డ్యాంలో చేపల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌరి డేవునిపల్లి గ్రామానికి చెందిన చుక్క యాదయ్య(55) ఆదివారం సాయంత్రం గ్రామ సమీపంలో ఉన్న చెక్‌డ్యాంలో చేపల కోసం వల వేయడానికి డాంగ తీసుకొని వెళ్లాడు. అయితే రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో ఎంత వేతికానా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం గ్రామస్తులంతా కలిసి వెతకడంతో మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతిడికి భార్య లక్ష్మమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

సమస్యలు పరిష్కారించాలి

మిడ్జిల్, నవంబర్ 11 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యూమరేటర్లు సమస్యలు పరిష్కారించాలని మండల టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయులు తాసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ప్రతి ఎన్యూమనేటర్‌కు 100 ఇండ్లు మాత్రమే కేటాయించాలని కోరారు. సర్వే నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికీ నగదు పారితోషికం పెంచాలన్నారు.

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివి

ఆజాద్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 11 : భారత రత్న, స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ తొలివిద్యామంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. సోమవారం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆజాద్ జయంతి ప్రభుత్వం ప్రతి సంవత్సరం నవంబర్ 11 న మైనార్టీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, మైనారిటీ సంక్షేమశాఖ అధికారి శంకరాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేలా చూడాలి

నారాయణపేట, నవంబర్ 11 : వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని డీఎస్పీ లింగయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డేలో మొత్తం ఐదుగురి బాధితుల అర్జీలు సమర్పించారు. సంబంధిత సీఐలు, ఎస్సైలతో ఫోన్‌లో మాట్లాడి బాధితుల అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు.

గాంధేయ మార్గంలో నడవాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 11: మహాత్ముని మార్గంలో నడవాలని పీయూ వైస్‌ఛాన్స్‌లర్ శ్రీనివాస్ అన్నారు. బాపుబాటలో.. సత్యశోధక యాత్ర 41 వ రోజు పాలమూరు యూనివర్సిటీకి చేరిన సందర్భంగా పీయూ వైస్‌ఛాన్స్‌లర్, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. సత్య శోధక్ యాత్ర చేపట్టిన రిటైర్డ్ డీఈవో విజయ్ కుమార్ మాట్లాడుతూ యువత గాంధేయ మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.

దేవరకద్రలో
రెండు ఇండ్లల్లో చోరీ

దేవరకద్ర, నవంబర్ 11 : మండల కేంద్రంలో రెండు ఇండ్లలో చోరీ అయిన ఘటన చోటుచేసుకున్నది. ఎస్సై నాగన్న కథనం మేరకు సోమవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్ సమీపంలో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి ఎప్పటి మాధిరిగా ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లారు. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు తలుపు తాళాం వీరగొట్టి బిరువాలో ఉన్న రూ. 1.50లక్ష నగదు తీసుకెళ్లారు. అదేవిధంగా బాల జీనగర్‌లో నివాసం ఉంటున్న బీసు నాగిరెడ్డి తన ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలంలో వరి కొత్త పనుల నిమిత్తం వెళ్లారు. గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు తలుపునకు వెసిన తాళం వీరగొట్టి బీరువాలో 3తు లాల బంగారం చోరీ చేసినట్లు బాధితులు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

దేవరకద్ర : డోకూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నరేందర్‌రెడ్డి

దేవరకద్ర, నవంబర్ 11 : అన్నదాతకు మద్దతుగా ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు దేవరకద్ర సహకార సంఘం అధ్యక్షుడు నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని డోకూర్‌లో సహకారం సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రైవేట్ వారికి అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలన్నారు. కార్యక్రమంలో సీఈవో శ్రీనివాసులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, నవంబర్ 11 : గ్రామీణ ప్రాంత రైతుల ప్రయోజనం కోసమే ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని బాలానగర్ సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఉడిత్యాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, శ్రీశైలం యాదవ్, శివానందరెడ్డి, శరణయ్య, జగన్నాథ్ టేల్, మల్లేశ్‌యాదవ్, మల్లేశ్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మల్లా కొనుగోలు కేంద్రాలు

- ఎంపీ డీకే. అరుణ


విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ అరుణ

మక్తల్, నవంబర్ 11 : చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతున్నదని, కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కొనుగోలు కేంద్రాలు దిష్టి బొమ్మల్లా మారాయని ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని జక్లేర్ వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనకుంటే కొనుగోలు కేంద్రాలను ఎందుకు ఏర్పాటు చేశారంటూ నిలదీశారు. ధాన్యం కొనేందుకు కూడా అనేక కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నదన్నారు. కేంద్రాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు గడిచినా ఒక గింజను కూడా కొనక పోవడంతో ఎక్కడపడితే అక్కడ వడ్ల రాశులు కనిపిస్తున్నాయన్నారు. ఎన్నికల వేళ ప్రకటించిన రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికే రైతుభరోసాను ఎగ్గొట్టిందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలే చేయాలని ఎంపీ డీకే.అరుణ అన్నారు. సోమవారం మిడ్జిల్ మండలం మున్ననూర్, వెలుగొమ్ముల గ్రామాల్లో ధాన్యం కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులతో మాట్లాడి ధాన్యం సేరకణ, ఏమైనా ఇబ్బందులుంటే చెప్పాలని సూచించారు. కేంద్రాల్లో కనీస వసతులు లేవని సూచించారు. సన్నరకం వడ్లకు మద్దతు ధర తోపాటు రూ.500 బోనస్ కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామచందర్‌రెడ్డి, పాపన్న గౌడ్, నాగూరావు నామాజీ, లక్ష్మీకాంతిరెడ్డి, బలరాంరెడ్డి, స్వామి, జయానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, నాయకులు పాపయ్య గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్, తిరుపతి, లాలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకోస్తా

- నారాయణ పేట అదనపు కలెక్టర్ బెన్‌షాలం

రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బెన్‌షాలం

ధన్వాడ, నవంబర్ 11 : ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకోస్తానని నారాయణ పేట జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడానికి వచ్చిన అదనపు కలెక్టర్‌తో రైతులు పాతపల్లి రాములు, పూజారి నర్సింహులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేయడం కోసం రైతుల వద్దకే వచ్చేవారని, ప్రస్తుతం తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకరావాలని చెప్పడంతో ఇబ్బందులు పడుతున్నమని అదనపు కలెక్టర్‌కు సూచించారు. అదనపు కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ నిబంధన మేరకు నడుచుకోవాలని రైతులకు సూచించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని సింగిల్‌విండో చైర్మన్ వెంకటాంరెడ్డిని, సీఈవో వెంకటాంతో మాటాడుగగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకరావడంలేదని అదనపు కలెక్టర్‌కు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండ కొనుగోలు కేంద్రాలను పెంచాలని ఆదేశించారు. కార